భూ వ్యవహారాలు కేంద్రం.. పాలన వ్యవహారాలు రాష్ట్రం

- ప్రకరణ 239 బి పాండిచ్చేరికి సంబంధించి అర్డినెన్సు జారీచేసే అధికారం
- 239బి(1) ప్రకారం పాండిచ్చేరి కేంద్రపాలిత ప్రాంత శాసనసభ సమావేశాలు జరగనపుడు దేని గురించైనా తక్షణ చర్య తీసుకోవలసిన అవసరముందని అడ్మినిస్ట్రేటర్ భావిస్తే అప్పుడతను ఆర్డినెన్స్‌లను జారీ చేయవచ్చు. అయితే రాష్ట్రపతి అనుమతి లేనిదే ఆవిధమైన ఆర్డినెన్సులను జారీ చేయరాదు.
- కానీ పుదుచ్చేరి శాసనసభ రద్దయినపుడు లేదా శాసనసభ కార్యకలాపాలను సస్పెండ్ చేసినపుడు అడ్మినిస్ట్రేటర్ ఎటువంటి ఆర్డినెన్సులను జారీ చేయరాదు.
- 239బి(2) ప్రకారం రాష్ట్రపతి ఆదేశాల మేరకు ఈ ప్రకరణ కింద జారీ అయిన ఆర్డినెన్సు కేంద్రపాలిత శాసనసభ చేత జారీ చేసిన చట్టంగానే పరిగణిస్తారు.
- 239బి(2)(ఎ) ప్రకారం శాసనసభ సమావేశాలు ప్రారంభమైన వెంటనే ఆర్డినెన్సును శాసనసభలో ప్రవేశ పెట్టాలి. శాసనసభ సమావేశాలు ప్రారంభమైన 6 వారాలలోపు శాసనసభ ఆర్డినెన్సును ఆమోదిస్తూ తీర్మానం చేయాలి. లేనట్లయితే ఆ ఆర్డినెన్స్ రద్దవుతుంది.
- 239(2)(బి) ప్రకారం ఒక వేళ శాసనసభ అధికార పరిధిలో అంశాలపై ఆర్డినెన్స్ జారీ అయి ఉంటే ఆ ఆర్డినెన్స్ చెల్లదు.
- ప్రకరణ 240 కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాలపై రెగ్యులేషన్లు జారీ చేయడానికి రాష్ట్రపతికి గల అధికారాలను తెలియజేస్తుంది.
- 240(1) ప్రకారం రాష్ట్రపతి కింది కేంద్రపాలిత ప్రాంతాల శాంతి ప్రగతి, సక్రమ పరిపాలన నిమిత్తం రెగ్యులేషన్లు జారీ చేయవచ్చు. అవి
- ఎ) అండమాన్ & నికోబార్ దీవులు
- బి) లక్షద్వీప్
- సి) దాద్రానగర్ హవేలి
- డి) డయ్యూ డామన్
- ఇ) పుదుచ్చేరి
- అయితే పుదుచ్చేరి శాసనసభ రద్దు అయినపుడు లేదా సస్పెండ్ చేసిన సమయంలో మాత్రమే పుదుచ్చేరి శాంతి, ప్రగతి, సక్రమ పరిపాలన కోసం రెగ్యులేషన్లు రాష్ట్రపతి చేయవచ్చు.
- ఆర్టికల్ 240(1) ను అనుసరించే దాద్రానగర్ హవేలి, డామన్ డయ్యూలను కలిపారు.
- 240(2) పైన పేర్కొన్న కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించి పార్లమెంట్ రూపొందించిన శాసనాలను రాష్ట్రపతి తన ఉత్తర్వుల ద్వారా రద్దు చేయవచ్చును. లేదా సవరించవచ్చు. రాష్ట్రపతి ఉత్తర్వులు కూడా పార్లమెంట్ చేసిన చట్టంతో సమానమైన అధికారాన్ని కలిగి ఉంటాయి.
- ప్రకరణ 241 కేంద్రపాలిత ప్రాంతాలకు హైకోర్టు ఏర్పాటును తెలియజేస్తుంది.
- 241(1) ప్రకారం పార్లమెంట్ కేంద్రపాలిత ప్రాంతానికి ఒక శాసనం ద్వారా హైకోర్టును ఏర్పాటు చేయవచ్చు. లేదా ఆ కేంద్రపాలిత ప్రాంతంలోని ఏదైనా కోర్టును హైకోర్టుగా ప్రకటించవచ్చు.
- 241(2) ప్రకారం 214వ ప్రకరణ కింద ఏర్పాటైన హైకోర్టుకు ఎటువంటి అధికారాలు ఉంటాయో ఈ ప్రకరణ 241(1) కింద ఏర్పాటు చేసిన హైకోర్టుకు కూడా అదే విధమైన అధికారాలుంటాయి.
- 241(3) ప్రకారం ఏదైనా కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించి 7వ రాజ్యాంగ సవరణ (1956) అమల్లోకి రాక పూర్వం సంబంధిత హైకోర్టు ఎటువంటి ప్రాంతానికి సంబంధించి అదే హైకోర్టు అనే అధికారాలను కలిగి ఉంటుంది.
- ప్రకరణ 241(4) ప్రకారం ఏదైనా ఒక కేంద్ర పాలిత ప్రాంతాన్ని లేదా ఆ ప్రాంతంలో కొంత భాగాన్ని ఏదైనా హైకోర్టు పరిధిలోకి తీసుకువస్తూ గాని లేదా ఏదైనా హైకోర్టు పరిధి నుంచి తొలగిస్తూ గాని పార్లమెంటు శాసనాన్ని రూపొందించవచ్చు.
- లెఫ్టినెంట్ గవర్నరే పాలనాధిపతి (ఎల్‌జీ) – ఢిల్లీ హైకోర్టు
- ఢిల్లీలో ఉన్నతాధికారుల నియామకాల విషయంలో లెఫ్టినెంట్ గవర్నర్‌కు పూర్తిస్థాయి అధికారాలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం 2015లో నోటిఫికేషన్ జారీ చేసింది. దీన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో కేసు దాఖలు చేశాడు. ఈ కేసులో కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నరే పాలనాధిపతి అని ఢిల్లీ హైకోర్టు 2016, ఆగస్టు 4న తీర్పు చెప్పింది. మంత్రి మండలి సలహా మేరకే లెఫ్టినెంట్ గవర్నర్ వ్యవహరించాల్సి ఉంటుందన్న కేజ్రీవాల్ ప్రభుత్వ వాదన అర్థం లేనిదని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది.
- లెఫ్టినెంట్ గవర్నర్‌లకు స్వతంత్ర అధికారాలు లేవు –సుప్రీంకోర్టు
- హైకోర్టు తీర్పును కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. దీనిపై 2018, జూలై 4న సుప్రీంకోర్టు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేదు. మంత్రి మండలి సలహా మేరకు ఆయన నడచుకోవాలని తీర్పు చెప్పింది.

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

లెఫ్టినెంట్ గవర్నర్లకు జీత-భత్యాలు

- కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్ల నెలసరి వేతనాలను నెలకు రూ. 2.25,000గా నిర్ణయించింది. అవి రాష్ట్ర గవర్నర్ల జీతభత్యాలకు మించి ఉండకూడదని మంత్రి వర్గం నిర్ణయించినట్లు ప్రభుత్వం 2018, ఏప్రిల్ 11న ప్రకటనను విడుదల చేసింది.
- The Government of National Capital of Delhi (Amendment) Act 2021 (NCT Act) (జాతీయ రాజధాని ఢిల్లీ (సవరణ) చట్టం – 2021

1) ఎన్‌సీటీ బిల్‌ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి ఈ బిల్లును 2021, మార్చి 15న లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఢిల్లీ ప్రభుత్వంలో మంత్రి మండలి పాత్ర, లెఫ్టినెంట్ గవర్నర్ పాత్రను నిర్వచించే 'ది గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ యాక్ట్ 1991లోని 21, 24, 33, 34 సెక్షన్లకు సవరణలు చేస్తూ కేంద్రం ఈ బిల్లును ప్రవేశ పెట్టింది. ఈ బిల్లును రాష్ట్రపతి 2021, మార్చి 28న ఆమోదించారు. ఢిల్లీ రాష్ట్ర సర్వెంట్లపై నియంత్రణ అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఉందంటూ 2019, ఫిబ్రవరి 14న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ బిల్లును తీసుకొచ్చినట్లు కేంద్రం పేర్కొంది.

- ప్రస్తుతం అమల్లో ఉన్న 1991 నాటి చట్టం ప్రకారం ఢిల్లీలో శాంతిభద్రతలు, పోలీసు, భూ వ్యవహారాలు కేంద్ర హోంశాఖ పరిధిలో ఉంటాయి. మిగతా పరిపాలనా వ్యవహారాలన్నీ ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయి. వాటిపై చట్టాలు చేసే హక్కు రాష్ట్ర అసెంబ్లీకి ఉంది. కొత్త బిల్లులో చేసిన సవరణ ప్రతిపాదనల ప్రకారం ఢిల్లీ శాసనసభ చేసే చట్టాల్లో ప్రభుత్వం ఎక్కడ ఉన్నా అది లెఫ్టినెంట్ గవర్నరేనని పేర్కొంటూ ఎన్‌సీటీ 1991 చట్టంలోని సెక్షన్ 21లో సబ్ సెక్షన్‌ను చేర్చాలి. ఢిల్లీ అసెంబ్లీ అధికారాల పరిధిలోకి రాని అంశాలన్నింటిపైనా లెఫ్టినెంట్ గవర్నర్‌కి అధికారాలు కల్పిస్తూ సెక్షన్ 24లో అదనపు నిబంధనను చేర్చాలి.
- ఢిల్లీ శాసనసభ ఆమోదించే చట్టాల్లో ప్రభుత్వం అంటే అది లెఫ్టినెంట్ గవర్నరేనని బిల్లులో పేర్కొంది. అంతేకాదు ఢిల్లీ అసెంబ్లీకి చట్టాలు చేసే అధికారం ఉన్న అంశాల్లో కూడా లెఫ్టినెంట్ గవర్నర్ తన విచక్షణ అధికారాలను వినియోగించే అవకాశాన్నిచ్చే బిల్లు ఇది. ఈ బిల్లు ప్రకారం ఢిల్లీ రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే ఏ నిర్ణయాన్ని అయినా అమలు చేసే ముందు దానిపై తన అభిప్రాయాన్ని తెలిపే హక్కును లెఫ్టినెంట్ గవర్నర్‌కు కల్పించారు.

శ్రీతేజ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

ఐజీసీఏఆర్‌లో...

కల్పక్కంలోని ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ (ఐజీసీఏఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 91
- పోస్టులు: సైంటిఫిక్ ఆఫీసర్, టెక్నికల్ ఆఫీస్, సైంటిఫిక్ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 30
- వెబ్‌సైట్: https://www.igcar.gov.in

ప్రాజెక్ట్ అసోసియేట్లు...

ప్రభుత్వ రంగ సంస్థ ట్రాన్స్‌లేషన్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసోసియేట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 15

వెబ్‌సైట్: https://thsti.res.in

సీఎస్ఐఆర్‌లో...

బెంగళూరులోని సీఎస్ఐఆర్‌కు చెందిన ఫోర్త్ పారడైమ్ ఇన్‌స్టిట్యూట్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ సైంటిస్ట్
- అర్హతలు: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: జూన్ 7
- వెబ్‌సైట్: https://csir4pi.res.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: తెలంగాణ చరిత్ర, పెడగాగి

మెటీరియల్ కోసం పై క్యూర్ కోడ్‌ను స్కాన్ చేయండి

ప్రాక్టీస్ బిట్స్

1) ఆదాయపన్నులు విధించడం, సేకరించడం, పంపిణీకి సంబంధించి కింది వాటిలో ఏది సరైనది?
1) కేంద్రం ఆదాయ పన్నును విధించి, సేకరించి, తనకు రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది.
2) కేంద్రం ఆదాయ పన్నును విధించి, సేకరించి వచ్చిన రాబడిని తనకు తానే సమకూర్చుకుంటుంది
3) కేంద్రం పన్నులను విధించి, సేకరించి వచ్చిన రాబడిని రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది
4) ఆదాయపన్ను మీద విధించిన సర్ చార్జీలను మాత్రమే కేంద్రం రాష్ట్రాలతో పంచుకుంటుంది.

2. భారత సంచిత నిధి నుంచి నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేసే ప్రక్రియ ఏ నియమం ద్వారా జరగాలో సిఫారసు చేసేది ఎవరు?
1) ఆర్థిక సంఘం 2) అంతర్రాష్ట్ర మండలి
3) కేంద్ర ఆర్థిక శాఖ యంత్రాంగం
4) ప్రజాపద్దుల సంఘం

3. కేంద్ర జాబితాలోని ఏ అంశానికి సంబంధించైనా సుప్రీంకోర్టు అధికార పరిధిని విస్తరించేసే శాసనాధికారం ఎవరికి ఉంది?
1) భారత రాష్ట్రపతి
2) భారత ప్రధాన న్యాయమూర్తి
3) పార్లమెంట్
4) కంపెనీ వ్యవహారాల, న్యాయ, చట్ట మంత్రిత్వశాఖ

4. కింది వాక్యాలను గమనించండి?
భారతదేశంలో ఆర్థిక
లావాదేవీలపై స్టాంపు డ్యూటీలను ...
ఎ) రాష్ట్ర ప్రభుత్వం విధించి, సేకరిస్తుంది
బి) కేంద్ర ప్రభుత్వం వినియోగించుకుంటుంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) రెండూ కాదు

5. భారత రాజ్యాంగం నిర్దేశం ప్రకారం కింది జతల్లో ఏది సరైనది కాదు?
1) అడవులు : ఉమ్మడి జాబితా
2) స్టాక్ ఎక్స్ఛేంజీలు: ఉమ్మడి జాబితా
3) పోస్టాఫీస్, సేవింగ్స్ బ్యాంక్ : ఉమ్మడి జాబితా
4) ప్రజారోగ్యం : రాష్ట్ర జాబితా

6. ప్రతి రాష్ట్రం తన కార్యనిర్వహణాధికారాన్ని యూనియన్ కార్యనిర్వహణాధికారానికి ఆటంకం లేదా భంగం కలగకుండా నిర్వహించాలని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకరణ ఏది?
1) 257వ ప్రకరణ 2) 258వ ప్రకరణ
3) 255వ ప్రకరణ 4) 256వ ప్రకరణ

7. ప్రతిపాదన (ఎ): భారతదేశ గ్రామీణ ప్రజల్లో జీవన ప్రమాణాన్ని పెంచడానికి 1986లో కేంద్ర గ్రామీణ పారిశుద్ధ్య పథకాన్ని ప్రవేశపెట్టారు.
హేతువు(ఆర్): భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో గ్రామీణ పారిశుద్ధ్య విషయాలను పొందుపరిచారు.
1) (ఎ), (ఆర్) రెండు విడివిడిగా సరైనవి, (ఆర్) (ఎ) కు సరైన వివరణ
2) (ఎ), (ఆర్) రెండు విడివిడిగా సరైనవి, కానీ (ఆర్) (ఎ) కు సరైన వివరణ కాదు
3) (ఎ) సరైనవి కానీ (ఆర్) తప్పు
4) (ఎ) తప్పు కానీ (ఆర్) సరైనది

8. రాజ్యాంగం ఏడో షెడ్యూల్‌లో కింది వాటిలో ఏ అంశం కేంద్ర జాబితాలో ఉంది?
1) గనులు, చమురు క్షేత్రాల్లో కార్మికుల భద్రతా చర్యల నియంత్రణ
2) వ్యవసాయం
3) మత్స్య పరిశ్రమ 4) ప్రజారోగ్యం

9. కింది వివరణలు పరిశీలించండి?
ఎ) జాతీయ ప్రయోజనార్థం రాష్ట్ర జాబితాపై శాసనం చేసే అధికారం పార్లమెంట్‌కి ఉందని ప్రకటించే అధికారం రాజ్యసభకు మాత్రమే ఉంది
బి) అత్యవసర పరిస్థితి ప్రకటనను ఆమోదించే తీర్మానాలను లోక్‌సభ మాత్రమే ఆమోదిస్తుంది.
కింది వాటిలోసరైనది?
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

10. కింది వాటిలో ఏ వివరణ సరైనది?
1) కేంద్ర ప్రభుత్వం విధించే ప్రత్యక్ష పన్ను
2) కేంద్ర ప్రభుత్వం విధించే పరోక్ష పన్ను
3) రాష్ట్ర ప్రభుత్వం విధించే ప్రత్యక్ష పన్ను
4) రాష్ట్ర ప్రభుత్వం విధించే పరోక్ష పన్ను

సమాధానాలు

1-1	2-1	3-3	4-4
5-2	6-1	7-3	8-1
9-1	10-2		

జాతీయ పాల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1. ఇటీవల పాట్నా హైకోర్టు నూతన న్యాయమూర్తిగా ఎవరు ఎన్నికయ్యారు?
1) రమ్య స్వామి
2) టి.నరేంద్ర
3) బిబిక్ చౌదరి
4) రాజేంద్రకుమార్

2. ఇటీవల ADB ఏ రాష్ట్రానికి 170 M$ రుణాన్ని ప్రకటించింది?
1) కేరళ 2) గోవా
3) గుజరాత్ 4) అసోం

3. ఇటీవల ADB ఏ రాష్ట్రానికి 500 M$ రుణాన్ని ప్రకటించింది?
1) మధ్యప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్
3) మహారాష్ట్ర 4) పంజాబ్

4. ఇటీవల ఏ రాష్ట్రం ఉంగతైతేడి, ఉంగళ్ఊరిల్ అనే పథకాన్ని ప్రవేశపెట్టింది?
1) తమిళనాడు 2) బిహార్
3) ఏపీ 4) మిజోరం

5. నేషనల్ లెవల్ పొల్యూషన్ రెస్పాన్స్ ఎక్సర్‌సైజ్‌ని ఏ సంస్థ ప్రారంభించింది?
1) CRPF 2) BSF
3) ICG 4) CBI

6. 2023 బీబీసీ 100 మహిళల జాబితాలో ఎంత మంది భారతీయ మహిళలు ఉన్నారు?
1) 4 2) 3 3) 5 4) 2

7. ఇన్వెస్టర్ రిడక్షన్ యాక్సెస్ ప్లాట్ ఫామ్‌ను ఏ సంస్థ ప్రారంభించింది?
1) RBI 2) SEBI
3) SIDBI 4) LIC

8. భారతదేశంలో ఏ దేశం తన రాయబార కార్యాలయాన్ని మూసివేసింది?
1) పాకిస్థాన్ 2) అఫ్గానిస్థాన్
3) చైనా 4) యూఏఈ

9. 2023 సూర్యకిరణ్ మిలటరీ యుద్ధ విన్యాసం ఎన్నో ఎడిషన్ భారత్, నేపాల్ దేశాల మధ్య ప్రారంభమైంది?
1) 16 2) 15 3) 17 4) 18

10. నేషనల్ లెవల్ పొల్యూషన్ రెస్పాన్స్ ఎక్సర్‌సైజ్‌ను ఎక్కడ నిర్వహించారు?
1) మేఘాలయ 2) గుజరాత్
3) గోవా 4) కేరళ

11. 2023 అసోచామ్ బెస్ట్ ఎంప్లాయర్ ఫర్ పాలసీస్ ఇన్ డైవర్సిటీ అండ్ ఇన్‌క్లూజన్ అవార్డు విజేతగా ఏ సంస్థ నిలిచింది?
1) REC 2) ONGC
3) GAIL 4) NTPC

12. భారత్, నేపాల్ దేశాల మధ్య 17వ ఎడిషన్ సూర్యకణ్ మిలిటరీ యుద్ధ విన్యాసం ఎక్కడ జరిగింది?
1) ఉత్తరప్రదేశ్ 2) ఉత్తరాఖండ్
3) గోవా 4) కేరళ

18. 2023 నేషనల్ మెటలర్జిస్ట్ అవార్డు విజేత ఎవరు?
1) దేబాశిష్ భట్టాచార్య
2) వినోద్‌కుమార్
3) ఆర్.కె.సింగ్
4) రాజేంద్ర పాండే

14. ప్రస్తుతం దేశంలో మహారత్న హోదా కలిగిన కంపెనీలు ఎన్ని ఉన్నాయి?
1) 12 2) 13
3) 14 4) 15

15. ఇటీవల వార్తల్లో నిలిచిన హసన్ అకుండ్ ఏ దేశ ప్రధానమంత్రి?
1) అఫ్గానిస్థాన్ 2) నేపాల్
3) భూటాన్ 4) యూఏఈ

16. వికసిత్ యాత్రను ఏ రాష్ట్ర గవర్నర్ ప్రారంభించారు?
1) ఏపీ 2) కేరళ
3) తెలంగాణ 4) ఒడిశా

17. 2023 జాతీయ గోపాల్ రత్న విజేత ప్రసాదరావు ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) ఏపీ 2) తెలంగాణ
3) తమిళనాడు 4) ఒడిశా

18. జాతీయ పాల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
1) నవంబర్ 24 2) నవంబర్ 25
3) నవంబర్ 26 4) నవంబర్ 23

19. ఇటీవల లచిత్ బోర్ఫుకాన్ ఎన్నో జయంతి జరిగింది?
1) 400 2) 401
3) 402 4) 403

20. 2023 ఏప్రిల్–అక్టోబర్ మధ్య కాలంలో దేశం నుంచి ఎంత విలువ కలిగిన ఔషధ ఎగుమతులు జరిగాయి?
1) 1.1 లక్షల కోట్లు
2) 1.2 లక్షల కోట్లు
3) 1.3 లక్షల కోట్లు
4) 1.4 లక్షల కోట్లు

21. యూబీఎస్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ ప్రకారం దేశంలో ఎంతమంది మిలియనీర్లు ఉన్నారు?
1) 8 లక్షలు 2) 8.5 లక్షలు
3) 8.49 లక్షలు 4) 9 లక్షలు

22. యూబీఎస్ గ్లోబల్ వెల్త్ ప్రకారం ప్రపంచంలో భారత్ ఎన్నో ర్యాంకులో నిలిచింది?
1) 6 2) 7
3) 8 4) 9

23. ఇంటర్నేషనల్ షుగర్ ఆర్గనైజేషన్ చైర్మన్‌షిప్‌ను (2024) ఏ దేశం పొందింది?
1) ఇండియా 2) బ్రెజిల్
3) అమెరికా 4) యూకే

గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. సుప్రీంకోర్టు ఆవరణలో ఏడు అడుగుల ఎత్తయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎవరు ఆవిష్కరించారు?
1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి
3) ఉపరాష్ట్రపతి 4) అమిత్‌షా

2. దేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వు ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయటానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది?
1) మధ్యప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్
3) కర్ణాటక 4) బిహార్

3. వారణాసిలోని రెండో ఫ్లోటింగ్ కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (CNG) మొబైల్ రీఫ్యూయలింగ్ యూనిట్ స్టేషన్‌ను ఎవరు ప్రారంభించారు?
1) ప్రధానమంత్రి
2) హర్షదీప్‌సింగ్ పురి
3) రాష్ట్రపతి
4) రాజ్‌నాథ్ సింగ్

4. ఏ రాష్ట్ర అటవీ శాఖ 'అయ్యాన్' యాప్‌ను ప్రారంభించింది?
1) కేరళ 2) మధ్యప్రదేశ్
3) ఒడిశా 4) పశ్చిమబెంగాల్

5. ESKAI పేరుతో ఏఐ చాట్‌బాట్ సేవలను ఏ విమానయాన సంస్థ ప్రారంభించింది?
1) జెట్‌వేస్ 2) ఆకాశ్ AIR
3) ఇండిగో 4) AIR India

6. 'Prophet Song' కోసం ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్‌ను ఏ రచయిత గెలుచుకున్నాడు?
1) V.MAX 2) Rymone
3) Paul Linch 4) Aromsmifti

7. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లకు కొత్త పేరేమిటి?
1) ఆయుష్మాన్ ఆరోగ్య పారుష్
2) ఆయుష్మాన్ ఆరోగ్య మిషన్
3) ఆయుష్మాన్ ఆరోగ్య ఘర్
4) ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

8. భారతీయ పౌరులకు వీసా రహిత ప్రవేశాన్ని మంజూరు చేసిన దేశం?
1) ఇండోనేషియా
2) మలేషియా (డౌట్????)
3) సింగపూర్ 4) యూఏఈ

9. ఐపీఎల్ గుజరాత్ టైటాన్స్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) శుభ్‌మన్ గిల్ 2) హార్దిక్ పాండ్య
3) మహ్మద్ షమీ 4) వినోద్ చంద్ర

10. మొదటి ఖేలో ఇండియా పారా గేమ్స్ 2023 మస్కట్ పేరేమిటి?
1) మాయా 2) ఉజ్వల
3) అవని 4) యోధ

11. 2023 నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఎన్నో దినోత్సవాన్ని జరుపుకొంది?
1) 76 2) 75 3) 70 4) 72

12. దేశంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014 2) 2015
3) 2016 4) 2017

13. దేశంలో మొదటి జాతీయ పాల దినోత్సవాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2012 2) 2013
3) 2014 4) 2015

14. కేంద్ర ఎస్ & టీ మంత్రి ప్రకారం భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ ఏ సంవత్సరం నాటికి 40 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది?
1) 2030 2) 2035
3) 2040 4) 2045

15. 2023 28వ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (COP 28) సదస్సు ఏ దేశంలో జరగనుంది?
1) దుబాయ్ 2) జపాన్
3) యూకే 4) చైనా

16. 2023 అబుదాబి గ్రాండ్ ప్రిక్స్ విజేత ఎవరు?
1) మాక్స్ వెర్‌స్టాపెన్
2) లెవిస్ హామిల్టన్
3) మైకెల్ షాన్ 4) విక్టర్ బెనర్జీ

17. NDDB అనే సంస్థను ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1964 2) 1965
3) 1966 4) 1967

18. ఇటీవల అనీష్షా ఏ సంస్థకు నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
1) FICCI
2) ASSOCHAM
3) NASSCOM
4) ONGC

19. చంద్రశేఖర్ ఘోష్ ఏ బ్యాంకు నూతన ఎండీ అండ్ సీఈవోగా ఎన్నికయ్యారు?
1) IDFC 2) Bandhan
3) HDFC 4) Axis

20. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
1) ఎం.జయచంద్రనాయుడు
2) వికాస్ కుమార్
3) జయదేవ్ 4) అనిల్ పాండే

21. బంధన్ బ్యాంకును ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 2014 2) 2015
3) 2016 4) 2013

22. కర్మవీర్ చక్ర అవార్డును ఏ రంగంలో ఇస్తారు?
1) అగ్రికల్చర్ 2) ఆర్ట్స్
3) స్పోర్ట్స్, సోషల్ సర్వీస్
4) పైవన్నీ

23. ప్రస్తుతం దేశంలో ఎన్ని టైగర్ రిజర్వ్‌లు ఉన్నాయి?
1) 54 2) 53 3) 55 4) 56

24. ఇటీవల ఏ రాష్ట్రం నవంబర్ 25ను 'నో నాన్‌వెజ్ డే' అని ప్రకటించింది?
1) మధ్యప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్
3) బిహార్ 4) హర్యానా

25. IBCA (ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్స్ అలయన్స్)ను ఎప్పుడు స్థాపించారు?
1) 2021 2) 2022
3) 2023 4) 2020

సమాధానాలు

1. 2	2. 1	3. 2	4. 1
5. 3	6. 3	7. 4	8. 2
9. 1	10. 2	11. 2	12. 2
13. 3	14. 3	15. 1	16. 1
17. 2	18. 1	19. 2	20. 1
21. 2	22. 4	23. 1	24. 2
25. 3			

1. ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న కార్మికులను కాపాడటానికి ప్రారంభించిన ఆపరేషన్ పేరు ఏమిటి?
1) ఆపరేషన్ దోస్త్
2) ఆపరేషన్ జిందగీ
3) ఆపరేషన్ గంగ
4) ఆపరేషన్ కావేరి

2. 'లాజియన్ డి హానర్' అనే ఫ్రెంచ్ పౌర గౌరవాన్ని పొందిన ఇస్రో శాస్త్రవేత్త ఎవరు?
1) వి.ఆర్. లలితాంబిక
2) అర్వింద్ కుమార్
3) వినయ్‌రావ్ 4) కృష్ణ కుమార్

3. ఏ రాష్ట్రంలో తిరుగుబాటు గ్రూప్ అయిన యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్‌తో కేంద్ర ప్రభుత్వం శాంతి ఒప్పందం కుదుర్చుకుంది?
1) మిజోరం 2) మణిపూర్
3) నాగాలాండ్ 4) గోవా

4. కేంద్ర కేబినెట్ పీఎం గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకాన్ని ఎన్ని సంవత్సరాలు పొడిగించింది?
1) రెండు సంవత్సరాలు
2) ఆరు సంవత్సరాలు
3) నాలుగు సంవత్సరాలు
4) ఐదు సంవత్సరాలు

5. ఏ రాష్ట్రంలో రెండో ప్రపంచ యుద్ధంలో కూలిపోయిన అమెరికా విమానాల అవశేషాలను ప్రదర్శించే ప్రత్యేకమైన మ్యూజియం ప్రారంభించారు?
1) నాగాలాండ్ 2) బీహార్
3) అరుణాచల్ ప్రదేశ్
4) ఉత్తరప్రదేశ్

6. 54వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో గోల్డెన్ పీకాక్ అవార్డును ఏ చిత్రం గెలుచుకుంది?
1) Endless Borders
2) Sanjan
3) Pushpa 4) Wire

సమాధానాలు

1. 2	2. 1	3. 2	4. 4
5. 3	6. 1		

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639